# అమ్మ మనసు

వాన కుండపోతగా కురుస్తోంది.

ఉండి ఉండి చితుకుచితుకుమని కురిసేవానలాగే ఎప్పుడో గట్టిగా గాలేస్తే ఎగిరిపోయేలాగుంది ఆ గుడిసె, గుడిసెలోని తన దీనమైన బ్రతుకులాగ.

ఆ గుడిసె రావులమ్మది.

రావులమ్మ చెమటోడ్చి కష్టించి జీవితంలో సాధించుకున్నదా గుడిసొక్కటే.

ఏ ఆసరాలేని ఆ రావులమ్మకు ఆ గుడిసంటే ప్రాణం.

ఆ గుడిసెలో తన జీవితమంటే ఎంతో ఇష్టం.

రావులమ్మ లేనిపోని ఆశలకు ఎగబడదు.

కార్లూ, మేడలూ కావాలని అనుకోదు.

ఒకరికి చెయి చాచకుండా తన బ్రతుకేదో తన కాళ్లకష్టం మీద వెళ్లుకుపోతే చాలని ఆ పర మాత్మను మనసారా దీవించుకొనే రావులమ్మంటే అందరికీ ఇష్టమే.

రావులమ్మ ఒకరికి హాని తలపెట్టదు. 'తనకు చేతనైన సహాయం ఏ శత్రువాశించి వచ్చినా సరే చెయ్యక తప్పదు మనిషి జన్మెత్తాక' అంటుంది.

ఈ రావులమ్మ మాటలంటే ఆ వూర్లో వున్న రాజుగారికెంతో ఆనందాన్ని కల్గిస్తాయి.

దాంతో ఆ రాజుగారి చల్లని మనసు రావులమ్మ పెద్ద మనసుకు నీరాజనం పలికేది.

రావులమ్మ ఏదైనా యదార్థం చెబుతుంది.

సొసికోలు కబుర్లుగాని, అబద్ధాలు గాని చెప్పే మనుషులంటే రావులమ్మకి తగని కోపం.

రాజుగారందుకే అంటారు రావులమ్మతో.

ఎంటో రావులమ్మ!! ఎప్పుడూ యదార్థం మాటలాడతావు.

అబద్ధమాడలేవు?! నీలా యదార్థం మాటలాడే వాళ్ళు ఈ రోజుల్లో లోకవిరోధులౌతారు. 'మనిషి బ్రతకాలంటే ఈ సంఘంలో కొంత లౌక్యం కూడా మనిషికి అవసరం' అనేవారు రాజుగారు.

ఆ మాటలు రావులమ్మకి నిజమనిపించినా, రావులమ్మ ధోరణి, ఆ తెలియనితనం, ఆమెలోని అమాయకత్వం మాత్రం పోలేదు.

'రాజుగారు మాత్రం రావులమ్మను చూసి జాలిగా ఏంటో పిచ్చిది?' రావులమ్మ అని స్వగతంగా అనుకునేవారు.

అలాంటి రావులమ్మ తన అమాయకత్వంతోటే తన జీవితంలో మొదటిసారి మోసపోయింది. ఈ రంగుల లోకంలో వింత మనుషుల మనస్తత్వాన్ని అర్థం చేసుకోలేని రావులమ్మ ఓ పెద్దింటి బాబు ఇంట్లో పనికి కుదిరింది. 'నా' అనే దాత తనకు లేక తన పొట్టపోషణకు.

అన్నెంపున్నెం ఎరుగని రావులమ్మ ఆ పెద్దింటి బాబు మాయమాటలకు మోసపోయి సదరు పెద్ద మనిషి ఇంటిలో అనుకోని ఓ వింతక్షణంలో తన శీలాన్ని అర్పించుకుంది గత్యంతరం లేక.

క్షణికావేశానికి లోనైన రావులమ్మ పర్యవసానం తర్వాత ఆలోచించింది.

ఆలోచించేసరికే అంతా అయిపోయింది.

తనకు జరగకూడనిది అదే ఏ ఆడదీ తనకు పెళ్ళి కాకుండానే తల్లి అయ్యే దౌర్భాగ్యానికి లోనవదు, లోనవకూడదు. కాని రావులమ్మ అదే దౌర్భాగ్యానికి లోనైంది.

ఫలితం 'పెద్దింటి వాళ్ళకు పెద్ద మనసుం టుంది' అనుకుంది కాని తీరా క్షణికావేశానికి లోనై తను తప్పుచేసినా తప్పును ఏదో మిషపెట్టి సొరుగూరు బదిలీ అయ్యిందని చెప్పి తన మకాం అక్కణ్ణుంచి మార్చి కేవలం ఓ మూడువందల రూపాయలు మాత్రం తన చేతిలో వుంచి గర్భస్రావం చేయించుకోమని చెప్పి తప్పుకున్నాడు పెద్దింటిబాబు రాజశేఖర్.

ఏంచేస్తాడు? అంతకన్న పలాయనవాది, కుసం స్కారి అయిన రాజశేఖర్.

అప్పుడు ఆ అమాయకురాలైన రావులమ్మ బ్రతుకు గమ్యం అగమ్యమై దిక్కుతోచక ఏదో ఓ నర్సింగ్‌హోమ్‌లో రాజుగారి లాంటి పెద్ద మనసున్న

యలమంచిలి శివాజీ

మనిషి సహాయంతో గర్భస్రావం చేయించుకోడాని ష్టపడని రావులమ్మ ఓ శుభఘడియలో పండంటి బిడ్డను కన్నది.

రావులమ్మ సంఘానికి భయపడలేదు. ఆత్మస్థై ర్యం పెంచుకుంది.

ఏ ఆశాలేని తనకు ఆ బిడ్డడ్ని చూసుకుని 'నాన్న ఎవరు?' అని అడిగితే.

ఏం చెప్పాలో తెలిని రావులమ్మ ఆ వూర్లో రాజుగారింట్లో మళ్లా పనికి కుదిరి తన బ్రతుకు బాటను సుస్థిరం చేసుకుంది.

రాజుగారు అన్నివిధాలా ఆమెకు సహాయ పడుతూ నీతిబోధలు చేస్తూ రావులమ్మ జీవిత గమ్యాన్ని సుగమం చేసారు.

'లోకం' అంటే ఏంటో తెలుసుకోగల్గింది రావులమ్మ రాజుగారి మాటల ప్రభావం వల్ల.

మనుషులూ, మనస్తత్వాలూ అంటే ఏంటో అర్థం చేసుకుంది. ఏ చదువూ, సంధ్యాలేకపోయినా.

○ ○ ○

వాన ఇంకా కుండపోతగా కురుస్తోంది.

గతంలోకి వెళ్ళిన జ్ఞాపకాలు ఒక్కసారి వెనక్కి వెళ్ళి ఆలోచింపజేసాయి.

తల్చుకుంటే గతం చాలా భయంకరంగా వుంది.

గతం ఎన్ని అనర్థాలకు, ఎన్ని ప్రమాదాలకు దారితీసిందో ఆలోచించుకుంటే తన గుండె తరుక్కుపోతోంది.

కాని ఇప్పుడు.

'ప్రస్తుతం' ఆలోచించుకుంటే తన బ్రతుకు అంతా సమస్యల వలయం.

ఎన్ని సమస్యలున్నా ఏదో ఆశ.

ఏమిటా ఆశ తనకు ఒక్కగానొక్క ఆ కొడుక్కి ఏదో భవితవ్యం చూపాలని, ఆ కొడుకు వలన తన జీవితం బాగుండాలని.

పుట్టబోతున్న బిడ్డడికి జన్మనివ్వకుండా గర్భవి చ్ఛిత్తి జేసి పురిట్లోనే సంధి పలకాలన్న ధ్యాసలేక తన కొడుక్కి జన్మనిచ్చిన రావులమ్మ 'సంస్కారం' కొనియాడకుండా ఉండలేకపోయారు రాజుగారు.

చేసిన తప్పుకు సమాధానపడలేక తన జీవితం మంచి పలాయనం చిత్తగించిన రాజశేఖర్‌లా కాక.

చెప్పాలంటే రాజుగారే రావులమ్మను మనిషిని చేసింది.


'కడుపుతీపి' అంటే తెలియజేసింది.

మానవత్వమంటే బోధపర్చింది.

అలాంటి రాజుగారన్నా కూడా రావులమ్మ ఓ మహాత్ముడిలాగా, ఓ ప్రబోధకుడిలాగా ఎంతో మనసులో గౌరవభావాన్ని నింపుకుంది.

తన బ్రతుక్కి అర్థం ఆ ఒక్కగానొక్క కొడుకు

Edited Printed and Published by *D. BHEEM REDDY* for Kakatiya Publications, 5-8-55/A, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 234181.
Madras Office: 149 - Hobibullah Road, Plot: 7, T.Nagar, Madras-600 017, Phone: 8252940, Printed at *M/s CARD BOX COMPANY, Offset Printers*, Nampally Station Road, Hyderabad-500 001, Phone: 231718.




'రాము'

ఆ 'రాము'కి డిగ్రీ పూర్తయితే తర్వాత ఏదో ఓ కంపెనీలో మంచి ఉద్యోగం వేయిస్తానన్న రాజుగారి మాటలు మనసులోనే మననం చేసుకుంటోంది రావులమ్మ.

ఒంట్లో రెండ్రోజుల్నుంచీ బాగులేక జ్వరంతో పడుకున్న రావులమ్మ రెక్కాడితే గాని డొక్కాడని రావులమ్మ ఆలోచనలకు అంతరాయంగా దగ్గుతెర ముంచుకొచ్చింది.

దగ్గుతెరతో పాటు ఊపిరి ఆడక దగ్గిదగ్గి ఖణేల్లుమని రక్తం కక్కింది.

అంతటి నీరసంలో కూడా రామూ! అంటూ కొడుకుని పిల్చి బాబూ!

రాము! నువ్వు మాత్రం నేను చనిపోయాక రాజుగారి సహాయంతో ఏదో ఓ కంపెనీలో చేరి పెద్ద ఉద్యోగస్థుడివై నా మాట నిలబెట్టు బాబూ!

నా బ్రతుకు మాడిమసైపోయినా! అంటూ ఆయాసపడుతోంది.

'రాము' అమ్మా! ఏమైందమ్మా! 'డాక్టర్' ఫర్వాలేదు రెండుమూడ్రోజుల్లో తగ్గుతుందన్నాడు కదమ్మా! అన్నాడు అమాయకంగా.

'లేదు బాబూ! డాక్టర్లు మనిషి ప్రాణం పోయేవరకు అలాగే అంటారు బాబూ!' అంటూ మళ్లా ఆయాసం ఒక్కసారి ముంచుకురాగా భళ్ళున రక్తం వాంతిచేసుకుని అంతిమ శ్వాస విడిచింది.

అంతులేని తన జీవన పథంలో తోడునీడలేక ఒంటరివాడైపోయాడు 'రాము'

చేసేదిలేక రాము అయోమయంగ నింగిలోంచి రాలిపడిన చుక్కను చూచి రెండు అశ్రువులు రాల్చాడు.



## బ్రిగెట్టి కొత్త భర్త

సిల్వెస్టర్ స్టాలన్ మాజీ భార్య బ్రిగెట్టినెల్సన్ మరో పెళ్ళి చేసుకుంది. దీంతో ఆమెకిది మూడో పెళ్ళి. ఆంగ్లో-ఫ్రెంచ్ వీడియో డైరెక్టర్ సెబాస్టియన్ కోప్‌లాండ్‌తో ఆమె పెళ్ళి కెరిబియన్ దీవుల్లో జరిగింది. ఈసారి నేను మంచి భర్తని ఎన్నుకున్నానని మా కుటుంబంలో వారంతా ఏకగ్రీవంగా అభిప్రాయ పడుతున్నారని అంటోంది బ్రిగెట్టా.